ఆలయంలో విగ్రహాల ధ్వంసం

తోలుకట్ట హనుమాన్ దేవాలయంలో ఘటన
నిందితులపై చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల ఆందోళన
సంఘీభావం తెలిపిన ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

8



రాష్ట్రపతికి ఘన వీడ్కోలు

ముగిసిన ఐదు రోజుల శీతాకాల విడిది
హకీంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన ప్రెసిడెంట్
సెండాఫ్ ఇచ్చిన నాయకులు, అధికారులు

7



జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు

- 1995 -గాజుల బస్వరాజ్
- 2000 - ఎన్.జనార్దన్
- 2006 - రాంచందర్
- 2013 - పి.శివకుమార్
- 2016 - గోవింద్‌రావు

Sunday Special



రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి అవార్డు అందుకుంటున్న గోవిందరావు (ఫైల్)

వెల్‌డన్ సార్

అజ్ఞానాంధకారాన్ని తొలగించి విజ్ఞాన వీచికలు విరజిమ్మిన మార్గనిర్దేశకులు వారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలనే తపన, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలన్న లక్ష్యంతో ముందుకు సాగేవారు ఆ గురువులు. అలాంటి ఉన్నతమైన ఉపాధ్యాయులను ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు జాతీయ అవార్డులు వరించాయి. తాండూరు నియోజకవర్గంలో 1995- 2016 వరకు ఐదుగురు ఉపాధ్యాయులకు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకునే అదృష్టం దక్కింది. ప్రధానంగా పెద్దేముల్ మండలంలో పనిచేసిన నలుగురు ఉపాధ్యాయులకు ఈ అవకాశం వచ్చింది. జాతీయ స్థాయి అవార్డు అందుకున్న ఉపాధ్యాయులపై ప్రత్యేక కథనం.

తాండూరు టీచర్లకు అరుదైన గౌరవం

20 ఏళ్లలో ఐదుగురికి జాతీయ అవార్డులు
'పెద్దేముల్'లో పనిచేసిన నలుగురికి గుర్తింపు
ఒక్కొక్కరు ఒక్కో రంగంలో విశేష సేవలు

తాండూరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తాండూరు ప్రాంతం నుంచి మొట్ట మొదటి సారిగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఉపాధ్యాయుడు గాజుల బస్వరాజ్ అందుకున్నారు. ఆయన 1995లో అప్పటి రాష్ట్రపతి శంకర్‌దయాల్‌శర్మ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకుని తాండూరు పేరును దేశ రాజధానిలో వినిపించారు. ఆ సమయంలో ప్రాథమిక స్థాయి వరకు ఉన్న ఇందూర్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. అనంతరం పాఠశాలను అంచలంచెలుగా అభివృద్ధి చేస్తూ ఉన్నత పాఠశాలలుగా

మిగతా 7వ పేజీలో...


రాష్ట్రపతి శంకర్‌దయాల్‌శర్మ నుంచి అవార్డు అందుకుంటున్న గాజుల బస్వరాజ్(ఫైల్)

మాట్లాడుతున్న పాల్మాకుల జంగయ్య



'సమగ్ర' సమ్మెకు సంఘీభావం

- కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న ఉద్యోగుల నిరసన
- మద్దతు తెలిపిన సీపీఐ నాయకులు

రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక దీక్ష శనివారం 15వ రోజుకు చేరింది. కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు రెండు దశాబ్దాలుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా వారి సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదన్నారు. రాష్ట్ర సమగ్ర ఉద్యోగుల సంఘం కోశాధికారి, రాష్ట్ర సమన్వయకర్తల సంఘం కార్యదర్శి శ్రీదుర్గం శ్రీను దీక్షకు మద్దతుగా తెలిపి మాట్లాడారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజీజ్, ప్రధాన కార్యదర్శి సంపత్, కోశాధికారి సాయికుమార్, శ్రీలత, పద్మ, భార్గవి, సుజాత పాల్గొన్నారు.

విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

శంషాబాద్ రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): చెన్నై నుంచి పుణె వెళ్తున్న ఎయిరిండియా విమానం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండైంది. ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 160మంది ప్రయాణికులతో చెన్నై నుంచి పుణె బయల్దేరిన ఐఎక్స్1675 విమానం టేకాఫ్ తరువాత కొంతదూరం ప్రయాణించింది. ఈ లోగా ఇంధనం తక్కువగా ఉందని గమనించిన పైలెట్లు విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఏటీసీ అధికారులను సంప్రదించారు. అధికారులు రన్‌వేపై ఇతర విమానాలను నిలిపివేసి ఎయిరిండియా విమానం ల్యాడింగ్‌కు అనుమతిచ్చారు. విమానం ఉదయం 8:30 గంటలు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండైంది. లోఫుల్ కారణంగానే ఎమర్జెన్సీగా దించామని పైలెట్లు తెలిపారు. ఇంధనాన్ని నింపుకున్న తరువాత ఆ ఫ్లైట్ పుణె వెళ్లినట్టు ఆర్‌జీఐఏ అధికారులు పేర్కొన్నారు.

హోంగార్డులను పర్మనెంట్ చేయండి

శాసన మండలిలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



షాద్‌నగర్ అర్బన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పోలీసుశాఖలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న హోంగార్డులను పర్మనెంట్ చేసి, వేతనాలను పెంచాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం హోంగార్డులకు వేతనాలు పెంచిన విషయం గుర్తుచేశారు. కానీ వారికి సీఎల్, ఈఎల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సౌకర్యాలు లేవని, సెలవు పెడితే వేతనంలో కోత విధిస్తున్నారని తెలిపారు. హోంగార్డుల శ్రమను గుర్తించి పర్మనెంట్ చేయాలని కోరారు. అలాగే కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న వారికి కూడా పాత పద్ధతిలో పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు.

ప్రమాదమని తెలిసినా..



ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్థంభాల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నా విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడటం లేదు. ఫరూఖ్‌నగర్ మండలం రామేశ్వరం పరిధి జోగమ్మగూడ శివారులోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు ఎగిరిపోయింది. అధికారులు స్పందించలేదు. ప్రమాదమని తెలిసినా ఓ రైతు స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ఫీజు బిగించాడు. పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరని పలువురు ప్రశ్నిస్తున్నారు.

- షాద్‌నగర్ రూరల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి)

ధీర'నారీమణులు'..

- భర్త చనిపోయినా మొక్కవోని ధైర్యంతో ముందుకు
- కుటుంబాలను పోషిస్తూ పలువురికి ఆదర్శం
- 20 ఏళ్ల కింద వలస వచ్చి ఇక్కడే జీవనం
- వలస కార్మికుల విషాదగాథ..

ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఉపాధి కోసం వేలాది కిలోమీటర్లు వలస వచ్చి.. పరిశ్రమల్లో కార్మికులుగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కంపెనీల్లో జరిగిన ప్రమాదాల్లో పలువురు కార్మికులు విగతజీవులుగా మారారు. ప్రమాదాల్లో జీవిత భాగస్వామిని కోల్పోయిన మహిళలు తిరిగి తమ స్వరాష్ట్రాలకు వెళ్లకుండా మొక్కవోని ధైర్యంతో ఇక్కడే ఉంటూ.. కార్మికులుగా మారి కుటుంబాలను పోషిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

7

- కొత్తూర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి)


పిల్లలకు వంటచేసి పెడుతున్న తల్లి రేణుకుమారి

ధ్యాన సంద్రం

అట్టహాసంగా ధ్యాన మహాయాగం వేడుకలు ప్రారంభం

- మహేశ్వర మహాపిరమిడ్‌కు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభ్యాసకులు
- పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డితో కలిసి వేడుకలను ప్రారంభించిన ఎంపీ మల్లు రవి
- హాజరైన కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు
- ఆకట్టుకున్న ఆధ్యాత్మిక వేత్తల ప్రవచనాలు
- అలరించిన కళాకారుల నృత్య రూపకాలు
- పత్రీజీ చైతన్య జ్యోతి ర్యాలీకి ఘన స్వాగతం


మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

కడ్తాల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): కడ్తాల మండలం అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని కైలాసపురి మహేశ్వర మహాపిరమిడ్ ధ్యాన సంద్రంగా మారింది. పత్రీజీ ధ్యాన మహాయాగం-3 వేడుకలు శనివారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 11రోజుల పాటు పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలు జరుగనున్నాయి. మొదటి రోజు పెద్ద సంఖ్యలో అభ్యాసకులు, సాధకులు, సందర్శకులు, పిరమిడ్ మాస్టర్లు, మహిళలు తరలివచ్చి సరస్వతి ప్రాంగణంలో ధ్యానం చేశారు. పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కొర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, పత్రీజీ కూతుళ్లు పరిణత పత్రీజీ, పరిమళ పత్రీజీలతో కలిసి నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి వేడుకలను

మిగతా 6వ పేజీలో...


వేడుకల్లో పాల్గొన్న ధ్యానులు


పిరమిడ్ ఆవరణలో ధ్యానం చేస్తున్న యువతి

బాగా చదివి గ్రామానికి పేరు తేవాలి

యాచారం, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత చదువులు చదివి పుట్టిన గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పీఆర్టీయూ-టీఎస్ పత్రిక సంపాదకులు బి.జగన్‌మోహన్‌గుప్తా అన్నారు. విద్యార్థులు ఆహార పదార్థాలు తయారుచేయడం అభినందనీయమన్నారు. చదువుల్లో, ఆటల్లో, వంటకాల్లో రాణించాలని సూచించారు. శనివారం ఫుడ్‌ఫెస్టివల్ సందర్భంగా బాలికలు వివిధ ఆహార పదార్థాలను చేసి ప్రదర్శించారు. కుర్మిద్ద హైస్కూల్ విద్యార్థినులు సైతం రక రకాల ఆహార పదార్థాలను చేసి తోటి విద్యార్థులకు పంపిణీ చేశారు. గడ్డమల్లయ్యగూడ స్కూల్ విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర స్టేషనరీ ఐటంలు అందజేశారు. జంక్ ఫుడ్ తినొద్దని సూచించారు. ఆయా స్కూళ్ల హెచ్‌ఎంలు జి.సంజీవ్, సత్య పాండురంగారెడ్డి, టీచర్లు రోహిణి, లత, పావని, రమాదేవి, శ్రీనివాస్, వీరమణి, స్వప్న, అశోక్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు, స్టేషనరీ అందజేస్తున్న జగన్‌మోహన్‌గుప్తా

ధ్యాన సంద్రం

5వ పేజీ తరువాయి..

ప్రారంభించారు. కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పత్రీజీ జయంతిని పురస్కరించుకొని నవంబరు11న ప్రారంభమైన పత్రీజీ చైతన్య జ్యోతి ర్యాలీ పిరమిడ్‌లోని పత్రిజీ శక్తిస్థల్‌కు చేరుకోగా ఘనస్వాగతం పలికారు. శక్తిస్థల్‌ను ధ్యానులు, సందర్శకులు సందర్శించి ప్రతిజీకి నివాళులర్పించారు. నిర్వాహకులు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ధ్యాన దినోత్సవ వేడుకల నేపథ్యంలో పత్రిజీ కుమార్తెలు కేక్ కట్‌చేశారు. అనంతరం సామూహిక ధ్యాన సాధనలో లీనులయ్యారు.

భారతీయుల ధ్యాన మార్గం ప్రపంచానికే ఆదర్శనీయమని ఎంపీ మల్లు రవి అన్నారు. ధ్యానం ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందన్నారు. పత్రీజీ చేపట్టిన ధ్యాన, శాఖాహార జగత్తు లక్ష్యాల సంకల్పం విజయవంతానికి అభ్యాసకులు, పిరమిడ్ మాస్టర్లు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వర మహాపిరమిడ్ ఏర్పాటుతో కడ్తాల ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందన్నారు. కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ధ్యానం, ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగేవారు ఆనందమయ జీవితాన్ని పొందుతారని అన్నారు. పత్రిజీ చూపిన ధ్యాన మార్గం ప్రపంచ మానవాళికి అనుసరణీయమని పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కొర్పోలు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. పత్రిజీ ఆశయ సాధనే ధ్యేయంగా పిరమిడ్ ట్రస్ట్ ముందుకు సాగుతుందన్నారు. 2028లో మహేశ్వర మహా పిరమిడ్‌లో ప్రపంచ మహిళా ధ్యాన మహాసభలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.



వేడుకల్లో మాట్లాడుతున్న కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు

ప్రధాని నరేంద్రమోదీని మహాసభలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పత్రీజీ కూతుళ్లు పరిణతి, పరిమళ పత్రిజీలు మాట్లాడుతూ ప్రతీ పిరమిడ్ మాస్టర్ ఒక పత్రీజీ కావాలని, సమాజాన్ని ధ్యాన, జ్ఞాన, ఆధ్యాత్మిక మార్గం వైపు తీసుకుపోవాలన్నారు. డిసెంబరు 21వ తేదీని వరల్డ్ మెడిటేషన్ డేగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించడం భారత ధ్యాన విప్లవాన్ని విశ్వవ్యాప్తం చేసిన పత్రిజీ కృషి ఫలితమేనన్నారు. కాగా, ఎంపీలు మల్లు రవి, నాగరాజులు పత్రిజీ ఆశయం మేరకు ఏపీలోని కర్నూల్ జిల్లా జగన్నాథ గుట్టపై ధ్యాన మహాకేంద్రం ఏర్పాటుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో కృషి చేస్తామని చెప్పారు.

వేడుకలకు కిషన్‌రెడ్డికి ఆహ్వానం

ధ్యాన వేడుకలకు హాజరుకావాలని కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కొర్పోలు విజయ భాస్కర్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం కిషన్‌రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈమేరకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు సాంబశివరావు, దామోదర్‌రెడ్డి, హన్మంతరావు, మాధవి, లక్ష్మి, జ్యోతి, పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ్మా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, దశరథనాయక్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.





కచేరి నిర్వహిస్తున్న మహిళా కళాకారులు, ధ్యానం చేస్తున్న ఫైట్ మాస్టర్ రామ్

కాంట్రాక్టు ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



ఎన్టీఆర్ చౌరస్తాలో బైఠాయించి ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

వికారాబాద్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు ఏఎన్ఎంల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ చౌరస్తాలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అసెంబ్లీలో చర్చించి జీవో ఇవ్వాలన్నారు. ఏఎన్ఎంలు హక్కులు అడిగితే అరెస్టులు చేయడమేంటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్షురాలు లీలావతి, ఏఎన్ఎంలు వెంకటమ్మ, భారతి, సుహాసిని, మంజుల, స్రవంతి, రజియా, పద్మ, సల్మా, సుజాత, స్వరూప, చంద్రకళ, రాములమ్మ, తిరుపతయ్య, అనిత, యాదమ్మ, మల్లమ్మ, హంస, రోజా, భారతి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ పల్లకీ సేవ



పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్ అర్బన్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్‌లోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఆంజనేయస్వామి పల్లకీ సేవను నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. షాబాద్ మండలం తిరుమలాపురానికి చెందిన కె.శ్రీనివాస్-లావణ్య దంపతులు అన్నదానానికి 5వేల రూపాయలిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాశ్‌గౌడ్, కౌన్సిలర్ పి.లతశ్రీశ్రీశైలంగౌడ్, ఇ.శ్రీనివాస్, గూదె వసంతరావు, జి.రమేష్, అశోక్‌గౌడ్, బాల్‌రెడ్డి, రమేష్, జి.సతీష్, రఘుగౌడ్, రమేష్, ఎం.అశోక్, రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కార్పొరేషన్ నిధులివ్వాలి



చైర్‌పర్సన్ సుజాతకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వెంకటేశ్

ఆమనగల్లు, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): పేద ఆర్య వైశ్యుల సంక్షేమానికి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి సాయమందించాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాతను డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా కోరారు. శనివారం హైదరాబాద్‌లోని ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయంలో డీసీసీబీ చైర్మన్ ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణలతో సుజాతను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రభుత్వ కార్పొరేషన్ ద్వారా పేద కులస్థులకు చేయూతనివ్వాలని కోరారు. గ్రామాల్లో ఆర్యవైశ్యులు చిన్నచిన్న కిరాణ దుకాణాలతో ఉపాధి పొందుతున్నారని, కార్పొరేషన్ రుణాలిచ్చి చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వాలని కోరినట్టు వెంకటేశ్ తెలిపారు. అలాగే ఇతర సమస్యల పరిష్కారానికి చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు.

నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలి



హస్నాబాద్‌లో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శ్రీనివాస్

కొడంగల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాబోయే వర్షాకాలంలో నాటేందుకు నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలని డీఆర్‌డీవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని హస్నాబాద్‌లో శనివారం నర్సరీని, మామిడి తోటలను పరిశీలించారు. అనంతరం కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో కొడంగల్, దౌల్తాబాద్ మండలాల క్షేత్రసహాయకులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, ఏపీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం నుంచి ప్రతీ గ్రామపంచాయతీలో ఉపాధిహామీ కింద పనులను ప్రారంభించాలని సూచించారు. ఫాంపాండ్స్, షిప్‌పాండ్స్, నాడేపు కంపోస్టు, పీట్స్ వర్మీ కంపోస్టు పిట్స్, అజోల్ల పిట్స్, పశువుల షెడ్లు, గొర్రెలు, మేకల షెడ్లకు ప్రాముఖ్యత కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ సరళకుమారి, ఎంపీడీవో ఉషశ్రీ, దౌల్తాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో జైపాల్ రెడ్డి, ఏపీవో రాములు పాల్గొన్నారు.

స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చేవెళ్ల, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): వరుస స్కూలు బస్సు ప్రమాదాలకు కారకం అవుతున్న సిల్వర్ డైల్ స్కూల్ యాజమన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆర్డీవో చంద్రకళ, ఎంఈవో పురందాస్‌లకు వినతిపత్రం అందించారు. నాయకులు అరుణ్‌కుమార్, శ్రీనివాస్ మాట్లాడుతూ.. చన్వెల్లిలో గల సిల్వర్ డెయిల్ స్కూల్ బస్సు ప్రమాదంలో త్రుటిలో విద్యార్థులకు ప్రాణగండం తప్పిందన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం, లైసెన్స్ లేని వారితో బస్‌లు నడిపిస్తున్నారని ఆరోపించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు మూడు ప్రమాదాలు జరిగాయన్నారు. ఈ నేపథ్యంలో పెను ముప్పు జరగకముందే ఉన్నతాధికారులు సిల్వర్ డైయిల్ స్కూల్ యాజమన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో విచారణ



అంగన్‌వాడీ కేంద్రంలో విచారిస్తున్న సీడీపీవో వెంకటేశ్వరమ్మ

నవాబుపేట, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగ్యాడలో వ్యక్తి చనిపోయి దినవారం కాలేదని అంగన్‌వాడీకి హాజరైన చిన్నారిని టీచర్ బయటకు పంపించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై శనివారం ప్రచురితమైన కథనానికి సీడీపీవో వెంకటేశ్వరమ్మ స్పందించారు. శనివారం గంగ్యాడ గ్రామానికి వెళ్లి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరమ్మను హెచ్చరించి మెమో జారీచేశారు. అదేవిధంగా విద్యార్థి సాన్విక తండ్రి ఉపేందర్‌రెడ్డి, గ్రామస్థులతో ఆమె మాట్లాడారు.

ధీర నారీమణులు..

- భర్త చనిపోయినా మొక్కవోని ధైర్యంతో ముందుకు
- కుటుంబాలను పోషిస్తూ పలువురికి ఆదర్శం
- 20 ఏళ్ల కింద వలస వచ్చి ఇక్కడే జీవనం
- వలస కార్మికుల విషాదగాథ..



మిథిలేష్‌కుమార్ కుటుంబం (పాత చిత్రం)

కొత్తూర్, డిసెంబరు 21: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో 1976లో అప్పటి ప్రభుత్వం కొత్తూర్ వద్ద పారిశ్రామికవాడను ఏర్పాటు చేసింది. దాంతో ఆ ప్రాంతంలో వందలాది పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి వేలాది మంది కార్మికులు కొత్తూర్‌కు వలస వచ్చి ఆయా పరిశ్రమల్లో ఉపాధి పొందుతూ అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.

మృత్యు వాతపడుతున్న కార్మికులు

కొత్తూర్ పారిశ్రామిక వాడ ఏర్పడినప్పటి నుంచి పలు పరిశ్రమల్లో అనేక ప్రమాదాలు సంభవించాయి. 2020లో బిహార్‌కు చెందిన రాంగజిత్ యాదవ్(40) ఆనంద్ స్టీల్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. మహాలక్ష్మీ టెక్స్‌టైల్ పరిశ్రమలో పనిచేస్తున్న బీహార్‌కు చెందిన మిథిలేష్‌కుమార్(42) ఇంటికి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఇలా అనేకమంది పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగి మృత్యువాత పడ్డ సంఘటనలు కోకొల్లలు. ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల మృతదేహాలను స్థోమత ఉన్న కుటుంబసభ్యులు వారి వారి ప్రాంతాలకు తరలించి అక్కడ అంత్యక్రియలు చేసుకోగా, స్థోమత లేని వారు ఇక్కడే అంత్యక్రియలు జరిపించుకున్నారు. మృతి చెందిన పలువురు కార్మికుల భార్యలు తమ రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉంటుండగా, కొందరు వారి వారి ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇక్కడే ఉన్న కార్మికుల కుటుంబాలు ఆయా పరిశ్రమల్లో మళ్లీ కార్మికులుగా చేరి పిల్లలను పోషిస్తూ ఇక్కడే నివాసం ఉంటున్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిపిస్తున్నారు. గత 20 ఏళ్లుగా పిల్లలను పోషిస్తూ కటుంబాన్ని ముందుకు నడిపిస్తూ ఔరా అనిపిస్తున్నారు.

నామమాత్రపు నష్టపరిహారం

పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించి మృత్యువాత పడుతున్న కార్మికుల కుటుంబాలకు పరిశ్రమల యాజమానులు నామమాత్రపు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దాంతో కార్మికుల కుటుంబాలు చేసేది లేక చాలిచాలనీ జీతాలతో జీవితాలు గుడుపుతుంటారు. 20 ఏళ్ల క్రితం కొత్తూర్‌కు వలస వచ్చిన కార్మికులు ఇక్కడి ప్రజలతో పూర్తిగా కలిసిపోయారు. తెలుగు భాషా నేర్చుకుని ఇక్కడ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. తెలుగు సంస్కృతి పండుగల్లోనూ పాలుపంచుకుంటున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



20 సంవత్సరాల క్రితం కొత్తూర్‌కు వలస వచ్చాం. నాభర్త రాంగజిత్ యాదవ్ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందాడు. అప్పటినుంచి కుటుంబ భారాన్ని నేనే మోస్తున్నాను. బిస్కట్ పరిశ్రమలో దినసరి కార్మికురాలిగా పనిచేస్తూ అద్దె ఇంట్లో జీవనం కొనసాగిస్తున్నాను. తక్కువ వేతనం వస్తుంది. నాకు ముగ్గురు కుమార్తెలు. వారిని ఇక్కడ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాను. పై చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి వస్తున్నారు. తన భర్తకు సంబంధించి నామమాత్రం నష్ట పరిహారం అందింది. ఇక్కడ ప్రజలు తమను ఎంతో ఆదారిస్తున్నారు. ప్రభుత్వం మాలాంటి వారిని ఆదుకోవాలి.

- పింకాదేవి, భర్తను కోల్పోయిన మహిళ

20 ఏళ్లుగా ఇక్కడే జీవనం



20 సంవత్సరాల క్రితం కొత్తూర్‌కు వలస వచ్చాం. మదనపల్లి వద్ద గల మహాలక్ష్మీ టెక్స్‌టైల్ పరిశ్రమల్లో నా భర్త మిథిలేష్‌కుమార్(42) కార్మికునిగా పనిచేశాడు. ఇంటికి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. మాకు ఓ కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ముగ్గురు ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారు. తన భర్త తండ్రి శ్యామ్ బిహారిసా కూడ ఇక్కడే ఉంటున్నాడు. 5 మంది కుటుంబ సభ్యులను నేనే పోషిస్తున్నాను. చాలిచాలనీ వేతనంతో బిస్కట్ పరిశ్రమల్లో కార్మికురాలిగా పనిచేస్తున్నాను. ఇక్కడ ప్రజలు తమను ఎంతో మంచిగా చూసుకుంటున్నారు. మేము కొత్తూర్‌లోనే ఉండిపోతాం. ప్రభుత్వం మా కుటుంబాన్ని అదుకోవాలి.

- రేనాకుమారి, భర్తను కోల్పోయిన భార్య



పట్టుబడిన మద్యం

గోవా మద్యం పట్టివేత

వికారాబాద్, డిసెంబర్ 21 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరం వేడుకలకు రైలులో తరలిస్తున్న గోవా మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. గోవా మద్యం బాటిళ్లను వాస్కోడిగామా రైలులో తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ అధికారులు వికారాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆగిన రైలులో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ భాస్కర్, ఎక్సైజ్ ఎస్ఐలు ప్రేమ్‌రెడ్డి, వీరాంజనేయులు, సిబ్బంది రైలులో తనిఖీలు చేపట్టారు. 4 బోగీల్లో దాడులు నిర్వహించి రూ.లక్ష విలువైన 95గోవామద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన యువకులు మద్యం తీసుకొస్తున్నట్లు గుర్తించారు. ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి, రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్ అభినందించారు.

రైతులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ

కొడంగల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అప్పాయిపల్లి గ్రామశివారులో సర్వే నెంబర్ 19లో మెడికల్, వెటర్నరీ కళాశాలల కోసం ప్రభుత్వం రైతుల నుంచి భూములు సేకరించింది. భూములు ఇచ్చిన రైతులకు శనివారం కొడంగల్ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రైతులకు 125గజాల చొప్పున లేఅవుట్ చేసిన ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ అందించారు.

రాష్ట్రపతి ముర్ముకు ఘన వీడ్కోలు

హకీంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన ప్రెసిడెంట్

మేడ్చల్ ప్రతినిధి, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి) : శీతాకాల విడిదిని ముగించుకొని తిరిగి ఢిల్లీకి బయలుదేరిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు శనివారం హకీంపేట విమానాశ్రయమంలో ఘన స్వాగతం లభించింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క, సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు వేణుగోపాల్‌రావు, కలెక్టర్ గౌతమ్‌లు ఘనంగా వీడ్కోలు పలికారు. కాగా, ఈ నెల 17న హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ఐదు రోజుల పర్యటనను ముగించుకొని తిరిగి ఢిల్లీకి పయణమయ్యారు.

రాష్ట్రపతి పర్యటన విజయవంతంలో అధికారుల పాత్ర అభినందనీయం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన విజయవంతం చేయడంలో జిల్లాస్థాయిలో అన్ని శాఖల అధికారుల పాత్ర అభినందనీయమని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. రాష్ట్రపతి శీతాకాల విడిది శనివారంతో ముగియడంతో ఆమె ఢిల్లీకి బయల్దేరిన అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఐదు రోజుల పాటు రాష్ట్రపతి పర్యటనలో అధికారులు సమన్వయంతో ముందుకుసాగారని, వారికి అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించారని తెలిపారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వీడ్కోలు పలుకుతున్న కలెక్టర్ గౌతమ్

పోలీసు, రెవెన్యూ, సమాచార, రహదారులు, విద్యుత్తు, అటవీ, ఆరోగ్య, సివిల్ సప్లయ్, అగ్నిమాపక శాఖతో పాటు అన్నిశాఖల అధికారులు కలిసికట్టుగా చేయడం వల్లనే రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా ముగిసిందన్నారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ గౌతమ్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

అట్టహాసంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



బాలికలతో కరచాలనం చేస్తున్న చైర్‌పర్సన్ స్వప్న, రవీందర్ గౌడ్

తాండూరు, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): సీఎం కప్-2024 క్రీడాపోటీల్లో భాగంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు శనివారం అట్టహాసంగా నిర్వహించారు. తాండూరు పట్టణంలోని చించోళి రోడ్డు మార్గంలో ఉన్న సెయింట్ మార్క్స్ హైస్కూల్‌లో పోటీలు నిర్వహించారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పోటీలను ప్రారంభించారు. ఆమెతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో అండర్-18 బాలుర విభాగంలో 20 జట్లు, బాలికల విభాగంలో 12 జట్లు పాల్గొన్నాయి. రూరల్ సీఐ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని



పుష్పలత

తాండూరు రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇటీవల కొడంగల్ నియోజకవర్గంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో తాండూరు మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని పుష్పలత ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈమేరకు ప్రిన్సిపాల్ శ్రీదేవి, పీఈటీ యాదగిరిలు పుష్పలతను అభినందించారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు



స్టాల్‌ను పరిశీలిస్తున్న తాండూరు ప్రాంత రైతులు

తాండూరు రూరల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆధునిక పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తాండూరు వ్యవసాయ శాఖ ఏడీ రుద్రమూర్తి అన్నారు. మహబూబ్‌నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వజ్రోత్సవ వేడుకలతో పాటు కిసాన్‌మేళా నిర్వహించారు. ఈ మేళాకు మండలంలోని బెల్కటూర్, అంతారం, మిట్టబాస్పల్లి, తాండూరు తదితర ప్రాంతాలకు చెందిన 30మంది రైతులు హాజరయ్యారు. ఇందులో నూతన వంగడాలు, నూతన టెక్నాలజీ, వివిధ పనిముట్లు, సాంకేతిక విధానంతో వ్యవసాయం, రసాయనిక మందుల వాడకంపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఇందులో భాగంగా రైతులు కిసాన్ మేళాలో వివిధ పనిముట్లతో నూతన వంగడాల ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏవో కొమరయ్య ఏఈవో శ్రీనివాస్, రైతులు నారాయణరెడ్డి, సుభాన్‌రెడ్డి, ఎల్లప్ప పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను అవమానించింది కాంగ్రెస్సే



మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు గోపాల్‌రెడ్డి

మొయినాబాద్ రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగా నిర్మాత బీఆర్.అంబేడ్కర్‌ను దేశచరిత్రలో ఎక్కువసార్లు అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని జిల్లా బీజేపీ సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్‌రెడ్డి అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేసేలా ఆ పార్టీ ఒత్తిడి తెస్తోందని ధ్వజమెత్తారు. శనివారం చిలుకూరులోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో సొంత కుటుంబీకులకు భారతరత్న గౌరవాన్ని ఇచ్చుకొని అంబేడ్కర్‌ను విస్మరించిందన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని పెట్టకుండా అడ్డుకుందన్నారు. తోలుకట్టలో హనుమాన్ ఆలయంలో విగ్రహాలను ధ్వంసం చేసినా కాంగ్రెస్ పాలకులు పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు ఉన్నారు.

రవాణా శాఖలో పదోన్నతులు, బాధ్యతలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): రవాణా శాఖలో పలువురు అధికారులకు స్థానచలనం కలిగింది. పదోన్నతులు పొందిన గ్రేటర్‌లోని పలువురు అధికారులకు పోస్టింగ్‌లిస్తూ శనివారం రవాణా శాఖ ఉత్తర్వులిచ్చింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్(డీటీసీ) మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్‌కు విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్, ఐటీ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్(జేటీసీ) బాధ్యతలు అప్పగించారు. నాగోల్ ఆర్టీవో రవీందర్‌కుమార్‌కు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్(డీటీసీ)గా ప్రమోషన్ లభించిన నేపథ్యంలో ఆయనను ఆదిలాబాద్ డీటీసీగా, ఉప్పల్ ఆర్టీఓ ఎస్.వాణికి నల్గొండ డీటీసీగా పోస్టింగిచ్చారు. ఖాళీ అయిన ఉప్పల్, నాగోల్ స్థానాల్లో ఆర్టీఓలకు సంబంధించి నేడు ఉత్తర్వులు వస్తాయని రవాణా శాఖ వర్గాలు పేర్కొన్నాయి.

కాంగ్రెస్ పాలనలో విప్లవాత్మక మార్పులు

మంచాల, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఏడాదిలోనే విప్లవాత్మక మార్పులొచ్చాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మంచాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తూ విజయాలు సాధిస్తున్నారని కొనియాడారు. రైతులకు పంటరుణ మాఫీచేసి గొప్ప నేత అని అన్నారు. ఇప్పటికే 50వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారని చెప్పారు. కొన్ని రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదలవబోతోందన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు సాతిరి ఎల్లేష్, వీరేష్‌గౌడ్, రమాకాంత్‌రెడ్డి, జంగయ్యయాదవ్, నరేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, సురేష్, చంద్రయ్య, సతీష్ పాల్గొన్నారు.

వెల్‌డన్ సార్

(5వ పేజీ తరువాయి)

మార్పులు చేయించారు. దీంతో ఎందరో గ్రామీణ విద్యార్థులకు ఉన్నత చదువును దగ్గర చేశారు. అంతేకాకుండా పూర్తిగా గిరిజన ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో సామాజిక చైతన్యాన్ని కూడా తీసుకొచ్చారు. తదనంతర కాలంలో ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగులుగా ఎదిగారు. ఉపాధ్యాయ వృత్తే కాదు సాహితీ, సామాజిక, ఆధ్యాత్మిక కళారంగాల్లో బస్వరాజ్ విశేష సేవలందించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులుగా ఇప్పటికీ ఆయన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పెద్దేముల్ మండల ఇందూర్‌లో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యయలుగా పని చేస్తున్న సమయంలో ఈ అవార్డును అందుకున్నారు.

గజ్జకట్టి.. పిల్లలతో జతకట్టి

2016 సెప్టెంబరు 5న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా గోవింద్‌రావు జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. కందనెల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న సమయంలో ఆయనను ఈ అవార్డు వరించింది. గజ్జకట్టి.. పిల్లలతో జతకట్టి.. ఆటలాడి.. పిల్లల్ని బడికి రప్పించేలా చేయడంలో గోవింద్‌రావుది అందెవేసిన చెయ్యి. వృత్తి ధర్మంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూనే సామాజిక సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. ప్రధానోపాధ్యాయుడి పాత్ర పోషిస్తూనే ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు తరగతి గదిలో పాఠాలు బోధిస్తారు. అక్షర సాధన, బాల కార్మికుల వ్యవస్థ, మూఢ నమ్మకాలు తదితర సామాజిక రుగ్మతలపై తన కళానైపుణ్యంతో నాటక ప్రదర్శన ఇచ్చి వాటిని పారదోలేందుకు ఆయన చేసిన కృషి అభినందనీయం.

జానపదమే జీవన విధానం



రాష్ట్రపతి కె.ఆర్.నారాయణ నుంచి అవార్డును అందుకుంటున్న ఎన్.జనార్దన్(ఫైల్)

జానపదమే ఆయన జీవన విధానం. పల్లె పాటలతో ప్రజల్ని ఆకట్టుకున్నారు. పాఠశాలలో పాఠాలు బోధిస్తూనే బాల కార్మిక విముక్తికి నిరంతరం కృషి చేశారు. అక్షరాస్యత కార్యక్రమాల్లో ఊరూర తిరుగుతూ పల్లెపాటలతో జనాన్ని జాగృత పరిచారు. జానపద శైలిలో ఆయన పాడిన పాటకు ప్రజలు ఆకర్షితులై రాత్రిబడుల్లో చదువు నేర్చుకునేలా చేసింది. సాహితీ, కళారంగాల్లో తన కంటూ ఓ గుర్తింపును తెచ్చుకున్నారు. తాండూరులో ఏ కార్యక్రమం జరిగినా ఆయన తన వాగ్ధాటితో వ్యాఖ్యతగా వ్యవహరించేవారు. 2000 సంవత్సరంలో తాండూరు మండలం గౌతాపూర్ పాఠశాలలో హెచ్‌ఎంగా కొనసాగుతున్న సమయంలో ఆయన జాతీయ అవార్డును అందుకున్నారు. అప్పటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణ నుంచి ఆయన అవార్డును అందుకున్నారు.

బోధనే కాదు సర్వీసు విషయంలోనూ..



రాష్ట్రపతి అబ్దుల్ కలాం నుంచి అవార్డును అందుకుంటున్న రాంచందర్(ఫైల్)

బోధనతోపాటు సర్వీసు విషయాల్లోనూ తోటి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా రాంచందర్ కృషి చేసేవాడు. సావధానంగా సమస్యలను పరిష్కరించి, లక్ష్యాలను సాధించడంలో ఆయనకు రాష్ట్రస్థాయిలో మంచి పేరుంది. పెద్దేముల్ మండలం మంసాన్‌పల్లిలో ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న సమయంలో ఆయనను జాతీయ స్థాయి అవార్డు వరించింది. 2006లో ఆనాటి రాష్ట్రపతి అబ్దుల్‌కలాం చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. పాఠంపై పూర్తి ఏకాగ్రతను నిలిపి బోధిస్తేనే విద్యార్థుల మనస్సుల్లో విషయ పరిజ్ఞానం నాటుకుపోతుందని తనదైన బోధనతో రాంచందర్ నిరూపించారు. ఆయన వందలాది మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దారు.

యోగా సాధకుడికి ప్రత్యేక గుర్తింపు



రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ నుంచి అవార్డును అందుకుంటున్న శివకుమార్(ఫైల్)

శివకుమార్ యోగ సాధనలో దిట్ట. పిల్లలు బడికి రాకపోతే ఏం చేయాలని ఆలోచించేవారు. తగ్గుతున్న విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అనేక వినూత్నమైన చర్యలు చేపట్టేవారు. బిస్కెట్స్ డే, ఫ్రూట్స్ డేల పేరుతో అందరినీ బడిబాట పట్టేలా చేసేవారు. మొట్ట మొదటిసారిగా విద్యార్థులకు క్రమ శిక్షణ నేర్పేందుకు ఉద్దేశించిన స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను ప్రవేశపెట్టడంలో నియోజకవర్గంలోనే శివకుమార్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. పాఠాలు బోధిస్తూనే నాటకాల ద్వారా ప్రజా చైతన్యానికి నిరంతరం కృషి చేశారు. యోగా శిక్షకుడిగా 40వేలకు పైగా ఔత్సాహికులకు ఉచిత శిక్షణ ఇచ్చారు. 2013లో పెద్దేముల్ మండల అడ్కిచర్ల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన సమయంలో ఆయన జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేతుల మీదుగాఅందుకున్నారు.

ఆలయంలో విగ్రహాల ధ్వంసం

మొయినాబాద్ రూరల్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తోలుకట్ట చౌరస్తాలోని రామాలయం ప్రాంగణంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయంలో విగ్రహాలను శుక్రవారం అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేసి బయట పరేశారు. దీంతో శనివారం గ్రామస్తులు, హిందూ సంఘాల నాయకులు హైదరాబాద్-బీజాపూర్ రోడ్డుపై బైటాయించారు. సమాచారం అందుకున్న చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి నిరసనకారులకు సంఘీభావంగా ఆయనా బైటాయించి మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలోనే హిందూ ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్నాయన్నారు. రెండు నెలల క్రితం సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ ఆలయంలో, శంషాబాద్ ఎయిర్‌పోర్టు కాలనీ హనుమాన్ ఆలయంలో, ఇప్పుడు తోలుకట్టలో విగ్రహాలను ధ్వంసం చేస్తోంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఈ ఘటనల్లో దుండగులకు ప్రభుత్వ అండదండలున్నాయని ఆరోపించారు. చర్చిల, మసీదుల భూములను తీసుకునే ధైర్యం ఈ ప్రభుత్వానికుందా? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై కలెక్టర్, డీజీపీలతో మాట్లాడుతానన్నారు. ఆయనతో మాజీ ఎమ్మెల్యే రత్నం, అంజన్‌కుమార్‌గౌడ్, ప్రకాశ్, గోపాల్‌రెడ్డి హిందూ సంఘాల నాయకులు ఉన్నారు. ఇదిలా ఉంటే తోలుకట్ట ఆలయాన్ని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్ దర్శించారు. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు.

మాజీ ఎంపీపీ కుటుంబీకులకు ఎంపీ పరామర్శ

చేవెళ్ల, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో చేవెళ్ల మాజీ ఎంపీపీ రమణారెడ్డి తల్లి రాములమ్మ మృతిచెందారు. దీంతో మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులను శనివారం ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. ఎంపీ, మాజీ ఎమ్మెల్యే రత్నం, పలువురు బీజేపీ నాయకులతో కలిసి చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డిలకు సానుభూతి తెలిపారు. వారితో బీజేపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లారి వైభవ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

యువకుల శ్రమదానం

షాద్‌నగర్ అర్బన్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీ భవానీ సహిత రామలింగేశ్వర స్వామి ఆలయ కోనేరును గ్రామ యువకులు శ్రమదానంతో శుభ్రం చేశారు. ఆలయ సమీపంలో చెత్త, కంప చెట్లతో పూడుకుపోతున్న చారిత్రక కట్టడాన్ని చూసి చలించిన యువకులు శ్రమదానానికి ముందుకు వచ్చారు. ఎక్స్‌కవేటర్‌తో చెట్లను తొలగించి చెత్తను శుభ్రం చేశారు. చారిత్రక కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామస్తులన్నారు. దాతలు ముందుకు వచ్చి కోనేరుకు మరమ్మతులు చేయించి దానికి పూర్వవైభవం తీసుకురావాలని ఈ సందర్భంగా గ్రామ యువకులు కోరారు.


కోనేటి స్థలంలో చెత్తను తొలగిస్తున్న యువకులు

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత


పూజలు చేస్తున్న ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తదితరులు

షాబాద్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఎర్రోనిగూడలో వేడుకలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. మనిషికి జీవనాన్ని నేర్పేది భగవద్గీతన్నారు. మహాత్మగాంధీ కూడా గీతను అనుసరించేవారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, పాండు, అశోక్, ప్రతాప్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, మల్లారెడ్డి, జైపాల్‌రెడ్డి, రాహుల్‌గుప్తా, శ్రీనివాస్‌రెడ్డి, అన్వర్, ప్రభాకర్‌రెడ్డి, యాదయ్య, మహేందర్‌రెడ్డి, విక్రమ్, వినోద్ గ్రామస్తులున్నారు. అనంతరం ఇటీవలే చికిత్సపొంది ఇంటికొచ్చిన ప్యాక్స్ వైస్‌చైర్మన్ మల్లేను పరమర్శించారు.

క్రైం కార్నర్

రైలు పట్టాలపై వ్యక్తి మృతదేహం లభ్యం


మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి

శంకర్‌పల్లి, డిసెంబరు21(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రైల్వేస్టేషన్‌కు సమీపంలో రైల్వేట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని, వివరాలకు వికారాబాద్ రైల్వే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

మహిళ మృతికి కారణమైన వ్యక్తికి పదేళ్ల జైలు

శంకర్‌పల్లి, డిసెంబరు21(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనం నడిపి ఓ మహిళ మృతికి కారణమైన వ్యక్తికి పదేళ్ల జైలు శిక్షపడింది. శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నవాబుపేటకు చెందిన కావలి అనిల్‌కుమార్(24) 2021లో చేవెళ్ల మండలం కందవాడకు చెందిన ఫిరంగి రవి, తన భార్య లక్ష్మితో బైక్‌పై శంకర్‌పల్లికొచ్చి వెళ్తున్న క్రమంలో రామంతపూర్ సమీపంలో అనిల్‌కుమార్ మద్యం మత్తులో వెనక నుంచి బైక్‌తో వీరికి ఢీకొట్టాడు. దీంతో లక్ష్మి అక్కడికక్కడే చనిపోయింది. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ వేశారు. జిల్లా 9వ సెషన్స్ కోర్టు కావలి అనిల్‌కుమార్‌కు పదేళ్ల జైలు శిక్ష, పదివేల జరిమానా విధించింది. కేసు దర్యాప్తు చేసిన సిబ్బందిని సీఐ శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు.

మహిళను హత్య చేసిన వ్యక్తి రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్

షాద్‌నగర్ రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): మహిళ హత్య కేసులో నిందితుడిని శనివారం అరెస్టు చేసి రిమాండ్ తరలించామని ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ శనివారం తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లా మక్తల్‌కు చెందిన వాకిట పావని(35) తన 9ఏళ్ల కూతురితో కలిసి షాద్‌నగర్ ప్రాంతంలో బిక్షాటన చేస్తూ జీవించేంది. ఈ క్రమంలో ఆమెకు కర్నూలు జిల్లా జోలాపూర్‌నకు చెందిన వడ్డె వెంకటేష్‌తో పరిచయమైంది. అతడు కూడా బిక్షాటన చేస్తూ షాద్‌నగర్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉంటున్నాడు. పావనితో వివాహేతర సంబంధం నెరిపాడు. ఈ నెల 15న బుచ్చిగూడ బైపాస్ బ్రిడ్జి వద్ద పావని చెత్త ఏరుకుంటుండగా వెంకటేష్ వచ్చాడు. 'నిన్న ఎక్కడికి పోయావ్?' అని అడిగాడు. నా భర్త వద్దకు పోయానని పావని చెప్పింది. దీంతో ఆగ్రహానికి గురైన వెంకటేష్ రాడ్డుతో పావని తలపై కొట్టాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. అడ్డు వచ్చిన పావని కూతుర్ని సైతం కొట్టాడు. అదే రాత్రి షాద్‌నగర్ రైల్వేస్టేషన్‌లో రైలెక్కి కర్నూలు పారిపోయాడు. కూతురు రాత్రంతా తల్లి మృతదేహం వద్దే ఉంది. 16న ఉదయం స్థానికులు చూసి పోలీసులకు సమాచారమిచ్చారు. సోమనగుర్తి వెంకట్‌రాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు చేశామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

పోయిన ఫోన్ల రికవరీ.. అప్పగింత

తలకొండపల్లి, డిసెంబరు21(ఆంధ్రజ్యోతి): తలకొండపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో ఆరుగురు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్‌తో పోలీసులు కనుగొని శనివారం యజమానులకు అప్పగించారు. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు.. తలకొండపల్లికి చెందిన వెంకటమ్మ, అంతారానికి చెందిన మార్కండేయ, మరో నలుగురు సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. వారంతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆధునిక టెక్నాలజీతో సెల్‌ఫోన్లు ఎవరు వాడుతున్నారో గుర్తించి స్వాధీనం చేసుకొని యజమానులకు అందజేశారు. ఎస్ఐ మాట్లాడుతూ సెల్‌ఫోన్ చోరీకి గురైనా, పోయినా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తే వెతికిస్తామన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ జాషువా తదితరులు ఉన్నారు.

క్రీడలతో ఆత్మవిశ్వాసం పెంపు

షాద్‌నగర్ రూరల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): క్రీడలతో విద్యార్థినుల్లో ఆత్మ విశ్వాసం పెరగడంతో పాటు నాయకత్వం లక్షణాలు అలవడుతాయని గురుకులాల రాష్ట్ర అధికారి భీమయ్య తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గురుకుల పాఠశాలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జోనల్ క్రీడలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఒక సాధనమని, ధృఢత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలను తిలకించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యుల్లత, ఉపాధ్యాయులు ఉన్నారు.

సాంకేతిక రంగాల్లో పట్టు సాధించాలి

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పాఠశాల దశ నుంచే శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పట్టు సాధించాలని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ అన్నారు. పాల్మాకుల మోడల్ స్కూల్‌లో శనివారం సైన్స్ ప్రదర్శనను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పట్టుసాధిస్తే ఉన్నత విద్యలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తు అంతా ఐటీ రంగానిదేనన్నారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం


కొందుర్గులో ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న టీచర్లు

చౌదరిగూడ, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాల్లో గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కొందుర్గులోని ఉన్నత పాఠశాలలో జీహెచ్‌ఎం గోపినాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసి మ్యాస్ ఎగ్జిబిట్లను పరిశీలించారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం ఇంద్రనగర్ బీసీ గురుకుల, ఉన్నత పాఠశాలల్లో గణితఫోరం ఆధ్వర్యంలో శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్‌సాగర్, దశరథం, నాజర్‌ఆలీ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం:మనిషి జీవితంలో గణితం పాత్ర ముఖ్యమైందని, ప్రతీ విషయం వెనక గణితం దాగుందని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం వెంకటరెడ్డి అన్నారు. గణితశాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో గణిత ప్రదర్శన నిర్వహించారు. గణితంలో విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా 75 గణిత ప్రదర్శనలొచ్చినట్లు చెప్పారు. గతేడాది ఈ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారని ఈ యేడాది కూడా మంచి ఫలితాలు సాధించాలన్నారు. క్విజ్, డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులిచ్చారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సురేష్, నళిని, మనీష పాల్గొన్నారు.

కడ్తాల్: కడ్తాలలోని పార్క్యాన్ బటర్‌ఫ్లై స్కూల్‌లో శ్రీనివాసరామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. శ్రీనివాసరామానుజన్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ కోఫౌండర్ రమేశ్, ప్రిన్సిపాల్ సంజీవ్ నాంపల్లి, వైస్‌ప్రిన్సిపాల్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని శిక్షణా ఎస్సై తుకారాం తెలిపారు. శంకర్‌పల్లి లిటిల్ స్టార్స్ హైస్కూల్‌లో గనిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుతూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వివరించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన శ్రీనివాస రామానుజన్ గణితంపై ఆసక్తి చూపి ఎన్నో అద్భుతాలను సృష్టించారని తెలిపారు. ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.


కడ్తాలలో ...

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం


ధ్యానం చేస్తున్న షాబాద్ గురుకుల పాఠశాల విద్యార్థినులు

ఆమనగల్ గ్రామర్ స్కూల్‌లో ధ్యానం ▼



షాబాద్/ఆమనగల్లు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి):ధ్యానంతోనే సంపూర్ణారోగ్యం సాధ్యం అని గురుకుల స్కూల్ ప్రిన్సిపాల్ వినోల అన్నారు. శనివారం ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలతో ఆసనాలు, ధ్యానం చేయించారు. ఆమె మాట్లాడుతూ... ధ్యానం మనస్సుకు ప్రశాంతతను చేకూర్చి నేటి ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం అందిస్తుందన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతోందని అ న్నారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఆమనగల్లులోని ఆమనగల్ గ్రామర్ హైస్కూల్‌లో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కొద్దిసేపు ధ్యాన ప్రక్రియలో లీనులయ్యారు. ధ్యాన విలువలపై ఉపాధ్యాయులు వివరించారు. ధ్యానం చేస్తే ఒత్తిళ్ల తగ్గి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు ప్రదీప్‌కుమార్, శివలింగం, సంజీవ్‌కుమార్, కోట్ల వెంకటేశ్, టీచర్లు సుమతి, నస్రిన్, ఆసియా, జయలక్ష్మి, బాలీశ్వర్, నిఖిత, మౌనిక, జ్యోతి, అనూష, సునిత, సరస్వతి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులతో సర్వే సరికాదు

ఆమనగల్లు, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చేయడం సరికాదని ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు నేనావత్ పత్యనాయక్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం నిధులా, కాంగ్రెస్ పార్టీ నిధులా అని ప్రశ్నించారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ నేతలతో కలిసి అధికారులు సర్వే చేయడం పట్ల ఆయన అభ్యంతరం తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చుక్క నిరంజన్‌గౌడ్, శ్రీనునాయక్, వెంకటేశ్, రమేశ్, శివకుమార్ ఉన్నారు.

పేదల వైద్య చికిత్సకు ప్రభుత్వం భరోసా


చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి

కడ్తాల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): అనారోగ్యం బారినపడిన పేదలు చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు పడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు ఏఎంసీ వైస్‌చైర్మన్ జి.భాస్కర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలతో ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. రూ.65వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం అందజేశారు. ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన సేవలందజేస్తూ కార్పొరేట్ వైద్య ఖర్చులు తప్పిస్తున్న ఘటత రేవంత్‌రెడ్డి సర్కార్‌కే దక్కిందన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చౌదరిగూడ, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి):గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సంఘం నాయకులు కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ ఎంపీడీవోలకు వినతిపత్రాలందజేశారు. వారు మాట్లాడుతూ... మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే 28, 29 తేదీల్లో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నర్సింహారెడ్డి, జంగయ్య, కార్మికులు రాములు, జంగయ్య, శ్రీను, రమేష్, నరసింహ, వీరేశ్ పాల్గొన్నారు.

ప్రతి సోమవారం 'ప్రజావాణి'

ఇబ్రహీంపట్నం/కందుకూరు/షాద్‌నగర్, డిసెంబరు21(ఆంధ్రజ్యోతి): ఇక నుంచి డివిజన్ స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె.అనంతరెడ్డి తెలిపారు. మండల పరిషత్‌లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి వినతులే గాకుండా ఇతర శాఖలకు సంబంధించి వినతులనూ స్వీకరిస్తామని తెలిపారు. కలెక్టర్ ఆదేశానుసారం ప్రతీ సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కందుకూరు ఆర్డీవో కె.జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. కందుకూరు, మహేశ్వరం, సరూర్‌నగర్, బాలాపూరం, ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల రైతులు, ప్రజలు ఇచ్చే వినతులు, ఫిర్యాదులు, ఆర్జీలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి సోమవారం షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణిని నిర్వహిస్తామని షాద్‌నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో భూ సంబంధిత ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ద్వారా కృషి చేస్తామని పేర్కొన్నారు. రైతులు తమ భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని ఆర్డీవో సూచించారు.

కార్మిక సంక్షేమానికి పెద్దపీట

కడ్తాల్, డిసెంబరు21(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివన్నారు. కడ్తాలలో శనివారం కార్మికులకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు. కార్మికులకు వృత్తిలో ఆరోగ్యపర సమస్యలు, ఏమైన ప్రమాదాలు చోటుచేసుకుంటే బీమా సదుపాయం కల్పించామన్నారు. 28మంది కార్మికులకు బీమా చేయించిన శ్రీనివాస్‌రెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు అశోక్, జహంగీర్ బాబ, మంకి శ్రీను, మల్లయ్య, బుచ్చయ్య, శ్రీశైలం, కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

శంషాబాద్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): శంషాబాద్‌లోని అయ్యప్ప ఆలయంలో శనివారం మధుసూదన్ గురుస్వామి 18వ పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ఆర్.గణేశ్‌గుప్తా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుష్మ, వైస్ చైర్మన్ గోపాల్‌యాదవ్, పలువురు కౌన్సిలర్లు హాజరయ్యారు. పూజల అనంతరం స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక భక్తులతో పాటు సమీప గ్రామాల భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.


పడిపూజకు హాజరైన వారితో మధుసూదన్ స్వామి

'రాత్రి వేళ గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే 100కు కాల్ చేయాలి'

యాచారం, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): రాత్రి వేళ గొర్ల మేకల మంద వద్ద గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని, రాత్రిపూట గుర్తుతెలియని వ్యక్తులు మందల వద్దకొస్తే వెంటనే కాపరులు 100కు కాల్ చేసి సమాచారమందించాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఇన్‌స్పెక్టర్ లిక్కి కృష్ణంరాజు సూచించారు. శుక్రవారం రాత్రి మేడిపల్లి నానక్‌నగర్ తదితర గ్రామాల్లో గొర్ల మందలను పరిశీలించి దొంగల బారి నుంచి కాపాడుకోవడంలో తీసుకోవాల్సిన అంశాలను ఆయన కాపరులకు సూచించారు. గొర్రెలు, మేకలు రోగాల బారిన పడితే మండల కేంద్రంతో పాటు మేడిపల్లిలో ఉన్న పశువుల ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలన్నారు. గుర్తుతెలియని దుండగులు ఫోన్‌చేసి బెదిరిస్తే 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. రాత్రివేళ భోజనం కోసం అందరూ ఇళ్లకు పోకుండా ఇద్దరు కాపరులు మంద వద్ద కాపలా ఉండాలన్నారు. ఈ మధ్య దుండగులు మందల నుంచి గొర్రెలను ఎత్తుకుపోతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున మందల వద్ద చిన్నపాటి షెడ్డువేసుకోవాలని సూచించారు.

పౌష్టికాహారంతో పిల్లల్లో పెరుగుదల

షాబాద్/చౌదరిగూడ, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మన్‌మర్రి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అనురాధ అనురాధ అన్నారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా శనివారం పాఠశాలలో విద్యార్థులు ఇంటివద్ద తయారు చేసుకొచ్చిన పిండిపదార్థాలు, కూరగాయాలు, ఆకుకూరలు, పండ్లను ప్రదర్శించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు శారీరక, మానసిక అభివృద్ధికి రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఇందుకు తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో టీచర్ అశోక్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లేడ్ చౌదరి గూడలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. స్కూల్ జీహెచ్‌ఎం సునీత మాట్లాడుతూ.. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆకు కూరలు, పప్పు దినుసులు వంటి ప్రోటీన్లు లభించే పదార్థాలు తినాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నీలమోహన్, శ్రీనివాస్, నరేందర్, కుశాల్, శంకర్‌గౌడ్, నాయకులు ఎజాజ్, అజ్మిరీ, విద్యార్థుల, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


షాబాద్: మన్‌మర్రి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న టీచర్లు, తల్లిదండ్రులు

ప్రపంచ స్థాయి విజేతలుగా ఎదగాలి

మహేశ్వరం, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రతి క్రీడాకారుడు ప్రపంచ స్థాయి విజేతలదాకా ఎదగాలని తుక్కుగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ హేమలతరాజుగౌడ్ అన్నారు. శనివారం జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలను ప్రారంభించారు. ప్రభుత్వాలు ఏవైనా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగ పర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమేష్, కౌన్సిలర్లు భావనసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

సంక్షిప్తంగా

● **తలకొండపల్లి:** రాంపూర్‌లో శనివారం శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయ లెక్కింపును నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పవన్‌కుమార్‌రెడ్డి, ఈవో స్నేహలత సమక్షంలో హుండీలు లెక్కించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నిర్వహించిన హుండీ ఆదాయం రూ.53,080 వచ్చింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఆలయ వైస్ చైర్మన్ అమృత, డైరెక్టర్లు స్వామిగౌడ్, వెంకటయ్య, యాదయ్య, జంగిలి, అర్చకుడు నర్సింహాచారి, శ్రీనివాసాచారి, యాదయ్య, వెంకటయ్య, శ్రీశైలం, కృష్ణారెడ్డి, హరిమోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

● **శంకర్‌పల్లి:** టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి భగవంత్‌రాజ్ తెలిపారు. శంకర్‌పల్లి మండల పరిషత్ ఆవరణలో మహాసభల పోస్టర్‌ను ఇన్‌చార్జి ఎంపీడీవో గిరిరాజ్‌తో కలిసి విడుదల చేశారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో నల్గొండలో నిర్వహించే మహాసభలకు టీచర్లు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఉదయశ్రీ, గుణవంత్. శ్రీనివాస్, క్రిష్ణ తదితరులు ఉన్నారు.

● **షాద్‌నగర్:** యూటీఎఫ్ మహాసభలను విజయవంతానికి ఉపాధ్యాయులు తరలిరావాలని తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింహులు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మహాసభల్లో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇబ్రహీంపట్నం: సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 26న జిల్లాలోని అన్ని మండలాల్లో సభలు, ర్యాలీలు నిర్వహిస్తామని పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కావలి నర్సింహ, నియోజకవర్గ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి సంబంధించి ఇబ్రహీంపట్నంలో పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నీలమ్మ, మొలుగు నర్సింహ, శివరాల లక్ష్మయ్య, బాలయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

● **తలకొండపల్లి:** డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తలకొండపల్లిలో శనివారం ఆందోళన చేశారు. అమిత్ షా ఆ పదవిలో కొనసాగుతున్నారంటే అంబేడ్కర్ రాసిన రాజ్యాంగ పుణ్యమేనన్నారు. కార్యక్రమంలో దళిత/ప్రజా సంఘాల నాయకులు దుబ్బ చెన్నయ్య, సుధాకర్, శంకర్, వెంకటయ్య, జి.రమేష్, బాల్‌రాజ్, నర్సింహ, చంద్రయ్య, కుమార్, మహేశ్, గణేశ్, శివశంకర్ పాల్గొన్నారు.

● **శంషాబాద్/శంషాబాద్ రూరల్:** అంబేడ్కర్‌ను ఉద్దేశిస్తూ హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శంషాబాద్‌లో విలేకరులతో పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రచారీ, పానుగంటి పర్వతాలు మాట్లాడారు. అంబేద్కర్‌కు, ఆయన సిద్ధాంతాలకు బీజేపీ వ్యతిరేకమని మండిపడ్డారు. సామాజిక న్యాయం కోరుకునే వారికి అంబేద్కర్ స్ఫూర్తిప్రదాత అని గుర్తుచేశారు.

● **ఇబ్రహీంపట్నం:** పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన చేసిన వ్యాఖ్యలు సరికాదని ధర్మ సమాజ్ పార్టీ నాయకులన్నారు. ఇబ్రహీంపట్నంలో నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. భవానీశేఖర్, శ్రావణ్, ప్రదీప్, చక్రపాణి, లింగం రమేష్ పాల్గొన్నారు.

● **కందుకూరు:** సమాజసేవలో స్వచ్ఛంద సంస్థలు చురుగ్గా పాల్గొనాలని అటవీ శాఖ రేంజర్ భావన, తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.ఆంజనేయులు కోరారు. అటవి శాఖ డివిజన్ కార్యాలయానికి వాల్‌క్లాక్‌ను అందజేశారు. కుంచకూరి వెంకటేశ్వర్లుగుప్తా, రవికాంత్, అనిల్, డిప్యుటీ రేంజర్ అమరేందర్ పాల్గొన్నారు.

● **మొయినాబాద్ రూరల్:** ప్రభుత్వ భూమి కబ్జా చేసినా, నిర్మాణాలు చేపట్టినా, డబ్బాలు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవని తహసీల్దార్ గౌతమ్‌కుమార్ హెచ్చరించారు. తోలుకట్ట చౌరస్తాలో ప్రభుత్వ భూమిలోని సర్వే నంబర్ 140లో ఏర్పాటు చేసిన డబ్బాలను రెవెన్యూ అధికారులు, సిబ్బంది తొలగించారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని కఠిన చర్యలుంటాయని అన్నారు.

● **ఆమనగల్లు:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీజేపీ శ్రేణులు ఎప్పటికప్పుడు ఎండగట్టి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు మొక్తాల వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆమనగల్లులోని బీసీ కాలనీలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక సమస్యలపై చర్చించారు. అనంతరం 188వ బీజేపీ బూత్‌కమిటీ అధ్యక్షుడిగా పద్మప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్‌లను ఎన్నుకున్నారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యమ్నాయ శక్తిగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో శ్రీశైలం, నరేశ్,మహేశ్, నాగరాజు, పెద్దయ్య, విజయ్, ప్రవీణ్, శివలింగం, వెంకటేశ్, లక్ష్మీనారాయణ, మనోహర్, విష్ణుచారి, సాయిలు, వెంకటేష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

● **ఆమనగల్లు:** ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ ట్యాబ్‌లు ఇవ్వాలని సోషలిస్టు విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ శంకర్ కోరారు. వార్డు అధికారులకు మొబైల్ ట్యాబ్‌లు ఇవ్వక వ్యక్తిగత మొబైల్లలో కుటుంబ వివరాలు నమోదు చేసే ప్రక్రియకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లులో విలేకరులతో శంకర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నమోదు ప్రక్రియలో సాంకేతిక సమస్యలు అధిగమించేందుకు మొబైల్ ట్యాబ్‌లు అందజేయాలన్నారు. సర్వే పారదర్శకంగా చేసి అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.